



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 | 12 పేజీలు


# నమ్మక ద్రోహం - ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు

- గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం
- నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు... ప్రజలే ముఖ్యం
- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- కేంద్ర హెూం.శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నమ్మక ద్రోహం నయవంచనకు– పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యాం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా




ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైద రాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు . బీసీ జాబితాలో ముస్లిం లను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ... ఇయాళ బీసీజపం చేయడం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్‌ప్రభారీల(మిగతా 2లో)



# పట్టభద్రులు ఆలోచన చేయాలి.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి..

- 24వ తేదిన కరీంనగర్‌కు సిఎం రాక
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రులు ఆలోచన చేయాలి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి.. ఇక్కడ మెజారిటీ ఎక్కువ తేవాలని అందరం కలిసి మాకార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అని అన్నారు. 24వ తేది సాయంత్రం 4గంటలకు s.r.r కాలేజి గ్రౌండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు ఈసభలో పాల్గొంటున్నారని తెలిపారు.మేము 8మంది ఎమ్మెల్యేలం జిల్లా (మిగతా 2లో)

## అధికారుల అలసత్వం....
# అన్నదాతల అగచాట్లు

- యూరియా కోసం గంటల తరబడి క్యూ....



**సూర్య, వీణవంక**

కరీంనగర్ జిల్లాలోని రైతులను యూరియా కొరత వేధిస్తోంది. వరి పొట్ట దశలో ఉండగా యూరియా అవసరం ఏర్పడడంతో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు. జిల్లాలోని పలు ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిల్చున్న... కొందరికి నిరాశే ఎదురవుతోంది. ఎండలో నిల్చునే ఓపిక లేక కొందరు తమ చెప్పులను లైన్‌లో ఉంచి సీరియల్ ప్రకారం యూరియాను తీసుకుంటున్నారు. చివరలో ఉన్నవారి వంతు వచ్చే సరికి స్టాక్ అయిపోయిందని నిర్వాహకులు చెబుతుండడంతో ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. వీణవంక మండలం చల్లూరు గ్రామంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలో రైతుల నిరీక్షణ ఉంటున్నారని ప్రభుత్వానికి చెబుతున్నా అధికారుల నిర్లక్ష్యంతో సమస్య ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు తగినన్ని యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల నియమావళికి
# అనుగుణంగా విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిషత్ ఆడిటోరియంలో శనివారం ప్రిసైడింగ్ అధికారులకు రెండో దఫా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ సీసీ కామెరా పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. కెమెరా పనితీరుని పిఓలు పరిశీంచాలని అన్నారు. పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కందీపిక లోని మార్గదర్శ కాలు పాటించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్ లాకింగ్, సీలింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.




## పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత వాతావరణంలో
# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో డిఎస్పిలు, సి.ఐలు పోలింగ్ రోజు,పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు ఎన్నికల ముందు, రోజు, తర్వాత తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను కాపాడడం,(మిగతా 2లో)

# నమ్మక ద్రోహం - ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజి తరువాయి)

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు...ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం అని అన్నారు. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమేఉంది. బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు. అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు అని అన్నారు. ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్‌లో చేరతారు. నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి అని అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10 వేలు పంచుతున్నారు. అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా... 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు. తగిన గుణపాఠం చెబుతారు అని అన్నారు.బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం.... ప్రభు త్వంపై యుద్ధం చేస్తాం అని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్... భారీ మెజారిటీతో గెలిచి తీరాలి. అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరారు. ఈ సమావేశం ఎంఎల్ఏలు పాయల్ శంకర్, వెంకట రమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మసీదులో టెంట్ల ఏర్పాటు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. మసీదుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు.ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు. తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు కోసం బిజెపికి ఓటు వేయుండ

**-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

**సూర్య కోరుట్ల**




దేశ భవిష్యత్తు కోసం, రామరాజ్య స్థాపన కోసం భారతీయ జనతా పార్టీ బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్ లో కోరుట్ల, జగిత్యాల ,ధర్మపురి నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థులైన చిన్న మైల్ అంజిరెడ్డి, మలక కుమురయ్యలతో కలిసి ఎంపి మాట్లాడా రు. ఎన్నికల్లో కులాలు మతాలను పక్కనపెట్టి దేశ భవిష్యత్తును ముందుకు తీసుకువెళదామని అన్నారు. తమ అభ్యర్థులకు 50 శాతం ఓట్లు తప్పకుండా వస్తాయని అన్నారు. పసుపు బోర్డు రావడంతో పసుపు రైతుల్లో ఆనందం వ్యక్తమవు తున్నదని వారందరి కుటుంబాలలో గ్రాడ్యుయేట్లు ఉండడంవల్ల అందరి ఆశీర్వాదం బిజెపి అభ్యర్థులకు ఉంది కాబట్టి వీరి గెలుపు ఖాయమ న్నారు .అలాగే గెలిచిన తర్వాత ఆదివాసీలకు విదేశీ విద్యను అందించే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల జాబితా శుద్ధ అబద్ధమేనని అన్నారు. కేవ లం మైనారిటీలకు సేవలు చేసేందుకే కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయన్నారు. హిందూ అగ్రవర్ణాలకు ఆ రెండు ప్రభుత్వాలు మొండి చేయి చూపించాయని ఎద్దేవా చేశారు .మహారాష్ట్ర ఎన్నికల్లో టిఆర్ఎస్ గల్లంతయిందని ఎక్కడ కూడా పింకు కారు కనబడలేదని అన్నారు. వీరితో ఎవరు కూడా భాగస్వామ్యం చేయదని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి భిక్ష పెట్టింది మా కుటుంబమేనని అన్నారు. మేము డబ్బులు తీసుకునుడు మొదలుపెడితే మీరు ఎక్కడికో వెళ్తారని ,టిఆర్ఎస్ వాళ్లు వస్తే ఉరికిచ్చి కొట్టాలని అన్నారు. పసుపుదరపెంచిన ఘనత బిజెపి దేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మల జగిత్యాలలో తిరగడం ఎందుకని ప్రశ్నిం చారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పింక్ కలర్ కనబడకుండా చేస్తామని అన్నారు .నాలుగు రోజులు అయితే బిజెపి దర్వాజాలు తెరుస్తామని బిజెపి పార్టీలోకి ఎవరు వచ్చిన ఆహ్వానిస్తామన్నారు. కాంగ్రెస్ పాలనపై మహిళలు చీపుర్లు పట్టుకొని రెడీగా ఉన్నారని ప్రచారం చేయడానికి ఎన్నికలలో ఏ మొహం పెట్టుకొని వస్తున్నారని అన్నారు .వేరే పార్టీల వారు పైసలు పంపితే తీసుకోవాలి కానీ కమలం గుర్తుపైన మాత్రం ఓటు గుద్దాలని అన్నారు. ఈ సమావేశంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లి గంగారెడ్డి ,బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ,మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ రావు,డాక్టర్ భోగ శ్రావణి ,రుద్ర శ్రీనివాస్ ,బింగి వెంకటేష్, మాడవేని నరేష్ ,సుదవేణి మహేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఆలోచన చేయాలి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి

(మొదటి పేజి తరువాయి)

అభివృద్ధి కార్యక్రమాలు మా బాధ్యత గా తీసుకుపోతున్నాం..సిరిసిల్ల లో వాళ్ళు పెండింగ్ పెట్టిన బకాయిలు తీర్చడంతో పాటు అక్కడ వారికి ఉపాధి కల్పించాం.. మహిళా సంఘాలకు ఇచ్చే చీరల ఆర్డర్ ఇచ్చాం వారికి అండగా నిలబడ్డం..వేములవాడ లో ఆలయ అభివృద్ధి , నితన్నదాన సత్రం ముఖ్యమంత్రి నిధులు కేటాయించారు.. శంకు స్థాపన చేశారు.. గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదు అని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏర్పడింది.. కాలేజి అభివృద్ధి అనేక రకాలుగా కృషి చేశాం.. యూనివర్సిటీ కి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ రాబోతుంది.చొప్పదండి నియోజకవర్గంలో కొండగట్టు ఆలయం ,నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి కాబోతుంది..హుస్నాబాద్ లో గౌరవెల్లి గండి పల్లె ప్రాజెక్ట్ పూర్తి కాబోతుంది..మానకొండూరు లో ఐటీ పార్టీ కవ్వంపల్లి ఆధ్వర్యంలో అభివృద్ధి ,హుజురాబాద్ నియోజకవర్గంలో ,కరీంనగర్ అభివృద్ధి పై ఐక్యంగా ముందుకు పోతున్నాం అని అన్నారు. జిల్లాకు సంబంధం లేని వ్యక్తులు మాట్లాడితే మేం చేస్తం అంటే మాట్లాడే పరిస్థితి లేదు..ఉత్తర తెలంగాణ లోనీ ప్రతి జిల్లాలో మేము 50 శాతం ఉన్నాం..మొదటి ఓటుతో గెలవాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నాం..రేపు ఎల్లుండి క్షేత్ర స్థాయిలో ఓటరును కలవాలి అని అన్నారు.బండి సంజయ్ రెండు సార్లు ఎంపీ రెండు సార్లు కేంద్రంలో అధికారంలో ఉంది బండి సంజయ్ ఆరు ఏళ్లలో కరీంనగర్ పార్లమెంటు కి తెలంగాణ కి ఏం తెచ్చారో తెచ్చిన తర్వాత ఓట్లు అడగాలి అని అన్నారు.బీసీల్లో కూడా ముస్లింలు ఉన్నారు.. బీసీల జనాభా 56 శాతం అని అన్నారు.బీసీ మంత్రిగా తెలంగాణ కుల సర్వే లో సిఎస్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లక్ష మంది ఉద్యోగులతో సర్వే జరిగింది అని అన్నారు.

### పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత వాతావరణంలో

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల నియమావళి పాటించబడేలా చూడడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడం వంటి బాధ్యతలు పోలీస్ అధికారులపై ఉంటుందని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని, ఇతర శాఖలతో సమన్వయంతో చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రాలలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందని అన్నారు. జిల్లా ప్రజలు, ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రఘు చందర్, రాములు, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ సిబ్బంది మిషన్ భగీరథ

## ట్యాప్‌లను వినియోగించుకోవాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మిషన్ భగీరథ ద్వారా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన త్రాగునీటి వాటర్ ట్యాప్‌లను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది వినియోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో త్రాగు నీటి వాటర్ ట్యాప్ లను ప్రారంభించారు ఒక యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామని, కలెక్టరేట్ లోని ప్రతి ఫ్లోర్ లో రెండు వాటర్ ట్యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు.యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ద్వారా మిషన్ భగీరథ బల్క్ నీరు శుద్ధి చేసి ట్యాప్ లో స్వచ్ఛమైన జలం మనకు వస్తుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది త్రాగు నీటి ట్యాప్ లను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి త్రాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, ఏ.ఓ. శ్రీనివాస్, అందరూ జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23 ఫిబ్రవరి 2025




## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

వేములవాడపట్టణ పరిధిలోని పలు పాఠశాలల్లో, కళాశాలలో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డితో కలసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డినీ బారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోపట్టభద్రులు అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డినీ వేసి, బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ జరిగిందనీ,



మళ్ళీ గత పదేళ్లుగా డిఎస్సీ వేయలేదని గుర్తు చేశారు. మళ్ళీ కాంగ్రెస్ వచ్చాక డిఎస్సీ వేశామన్నారు.పదేళ్లలో 55 వేళ ఉద్యోగాలు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ వచ్చాక పది నెలల్లో 55 వేళ ఉద్యోగాలు ఇచ్చామన్నారు.వేములవాడ నియోజకవర్గంలో పడవుపడ్డ ప్రాజెక్టులను నేడు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, మూలవాగులో, గుడిచెరువులో మురికి నీరు కలవకుండా సుమారు 9 కోట్లపై చిలుకు నిధులతో ప్రత్యేక ప్రణాళికలతో గుడి చెరువులో మూల వాగులో మురికి నీరు కలవకుండా కాలువల నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఎన్నిక 42 అసెంబ్లీ నియోజకవర్గాలలో జరుగుతున్న ఎన్నిక అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రజా ప్రభుత్వంలో ఐటీఐలను ఏటిసిలుగా మార్చడం జరిగిందన్నారు.రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకువచ్చామన్నారు.గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందనీ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, రైతు భరోసా, రైతు రుణ మాఫీ 500 గ్యాస్ సిలిండర్‌ను చేశామనీ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**- మొదటి ప్రధాన్యత ఓటు నరేందర్ రెడ్డికే వేయాలి - మండల కాంగ్రెస్ పార్టీ విస్తృతసమావేశం**

**సూర్య, ఇల్లంతకుంట**

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి అధ్యక్షతన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో





గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం పట్టభద్రులపై ఉందన్నారు. పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సేవ చేసే గుణం, పనులు చేసి పెట్టే సత్తా ఎవరికి ఉందో పట్టభద్రులు బేరీజు వేసుకోవాలని, ఓటు వేసే విషయంలో విజ్ఞతను ప్రదర్శించాలని పట్టభద్రులను కోరారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నరేందర్ రెడ్డి అధ్యాపక వృత్తి చేపట్టి విద్యా సంస్థల అధిపతి వరకు ఎదిగారని, ఎంతో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఫీజుల్లోనూ రాయితీ కల్పిస్తున్నారని, అంతేకాకుండా తన విద్యాసంస్థల్లో 5వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు. వృత్తిపట్ల నరేందర్ రెడ్డికి ఎంత అంకితభావం ఉందో పట్టభద్రుల సమస్యల పరిష్కరించే విషయంలోనూ అంతే నిబద్ధతను ప్రదర్శిస్తారన్నారు. కులం,మతం ముసుగులోపడి మోసపోవద్దని ఆయన పట్టభద్రులకు హితవు పలికారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై ప్రత్యర్థి అభ్యర్థులు పనిగట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు,రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. స్థానికుడు, మనకు అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డిగెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకటి,ఎలగందుల ప్రసాద్, చిట్టి ఆనంద రెడ్డి, కడగండ్ల తిరుపతి, అంతగిరి బాల పోచయ్యతో పాటు పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, క్లష్టర్, బూత్ ఇంచార్జీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఈసిసిడే...

**సూర్య బోయినపల్లి**



తడగొండ అంగన్వాడి కేంద్రం నందు శనివారం ఈ సి సి డే ర్యాలీ నిర్వహించారు. పిల్లలను అంగన్వాడి స్కూల్ లకు పంపించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐ సి డి స్ సూపర్వైజర్ నిర్మల మాట్లాడుతూ ప్రతి యొక్క తల్లిదండ్రులు అంగన్వాడి స్కూలు కి పంపించే విధంగా, అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలు గురించి, ఫ్రీ స్కూల్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం ఐ సి డి స్ సూపర్వైజర్ నిర్మల,అంగన్వాడి టీచర్ రాజమణి, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కాకర్మికురాలి కూతురు వివాహానికి మాజీ ఎంపిపి చేయూత

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గొల్లపల్లే గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మిరాలి మంద బాలలక్ష్మి కూతురు అనూష వివాహానికి మానవతా దృక్పథంతో మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకటరమణా రెడ్డి అందజేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23న (ఆదివారం)అనూష వివాహంకై నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఒక శారీ, నగదు 10,000లను అందించామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద రాములు, లింగయ్య, కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి అడ్వకేట్,రాజయ్య, శీను, శంకర్, చంద్రయ్య, సుమన్, మహేష్, కిష్టస్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**సూర్య వేములవాడ**



మార్చి 1 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రమ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసంలో ఆంతర్యం లేకుండా నీటి సరఫరా చేయాలని, ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కమిషనర్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని పట్టణ ముస్లిం కమిటీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ అధ్యక్షుడు నవాబ్ ఖాన్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, మహమ్మద్ బషీర్, ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, సయ్యద్ ఉమర్, కోశాధికారి ముషాహిద్, మొహమ్మద్ సత్తార్, మతపెద్దలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావో

**సూర్య, ఇల్లంతకుంట**




భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అనంతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు చిత్రలేఖన, ఉపన్యాస, వ్యాస రచన, పలు క్రీడా పోటీలు నిర్వహించారు. చిత్రలేఖన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 9వ తరగతి విద్యార్థిని శ్రీవిద్య ను, గైడ్ టీచర్ ఫరీద్ ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలికలు చదువుతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల్లో కూడా ముందుండాలని, బాలికలను చదువులో ప్రోత్సహించాలని, అమ్మాయిలు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ గౌస్ తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలి

**సూర్య బోయినపల్లి**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం తడగొండ గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సింగరి కేశవరెడ్డి ,మహ్మద్ హుస్సేన్, దయ్యాల రాజశేఖర్, ఎండి రఫీ, మండల నరేష్, ఎర్ర రవి పాల్గొన్నారు.

## యాదగిరి చంద్రశేఖర్ రావును భారీ మెజార్టీతో గెలిపించండి

**- ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యక్షులు తెడ్డు రవి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**




ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి చంద్రశేఖర్ రావుకి సంపూర్ణ మద్దతిస్తానని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యక్షులు తెడ్డు రవి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి చంద్రశేఖర్ రావు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విజ్ఞాన్ స్కూల్ లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యక్షులు తెడ్డు రవి తన సంపూర్ణ మద్దతు యాదగిరి చంద్రశేఖర్ రావు కి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తెడ్డు రవి మాట్లాడుతూ యువత తమ అమూల్యమైన ఓటును యాదగిరి చంద్రశేఖర్ రావు కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం యాదగిరి చంద్రశేఖర్ రావు విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయ్నులతో కలిసి తెడ్డు రవికి శాలువాతో సత్కరించారు.

# మహిళలకు ఆరోగ్యం-పౌష్టికాహారం పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి

## - ఎంపిడివో రమాదేవి

**సూర్య జగిత్యాల**

గ్రామీణ మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి కావలసిన పౌష్టికాహారం ఎలా పొందాలి, వాటిని ఏ విదంగా ఉపయోగించాలి అనే అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని జగిత్యాల రూరల్ మండల యం.పి.డి.ఓ. రమాదేవి అన్నారు. శనివారం జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో ఐకేపీ వి.ఓ.ఏ.లకు ఆరోగ్యం-పౌష్టికాహారం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం పట్ల, వారు







తీసుకునే ఆహారం,అలవాట్లు, శుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,గ్రామాల్లో వి.ఓ.ఏ.లు,గ్రామ సమాఖ్య సభ్యులు ఆయా మహిళ సంఘాలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. కల్లెడ ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ అంగడివాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు అందించే సమతుల్య ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, తద్వారా అందరు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కల్లెడ పి.హెచ్.సి. ఏ.ఎన్.ఎం. లు శ్రీశైల, శైలజ లు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ద్వారా క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, పిల్లలకు టీకాలు,మందులు ఇవ్వడం జరుగుతుందని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఎపియం వి.గంగాధర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఆదేశాల మేరకు హెచ్.డి కార్యక్రమాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆవరణలో జాతీయ జెండా ఆకారంలో వివిధ కూరగాయలు,ఆహార పదార్థాలను ఉంచి వాటి గూర్చి ప్రత్యేక అవగాహన కల్పించి,బెల్లం,పల్లి పట్టీలు, తీపి పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి సమావేశంలో ఎపియం వి.గంగాధర్,కల్లెడ పి.హెచ్.సి. ఏ.ఎన్. ఎం.లు శ్రీశైల, శైలజ, సి.సి.లు గంగారాం, శ్రీనివాస్, రవీందర్, మరియా, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రాణి, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్, రూరల్, అర్బన్ మండలాల వి.ఓ.ఏ.లు తదితరులు హాజరయ్యారు.

# యూరియా అందుబాటులోకి తీసుకు రావాలని ఎమ్మెల్సీకి రైతుల విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల**

యూరియా కొరత తీర్చాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి రైతులు వేడుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం మొరపల్లీ గ్రామంలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా యూరియా కొరత తో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వరి పొట్ట దశలో ఉందని, యూరియా అందుబాటులో లేకపోవడంతో పడిగాపులుగాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అర్పపల్లి, పోరాండ్ల, బీర్పుపూర్, తుంగూరు గ్రామాల్లో యూరియా కొరతను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు యూరియా రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారనీ, యూరియా కొరత తీర్చేందుకు కృషి చేయాలని కోరారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వెంటనే వ్యవసాయ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునందన్ రావుతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు.వరి సాగు ఎక్కువగా అంచనా వేయగా, వరి సాగు తగ్గి, మొక్కజొన్న సాగు పెరగడంతో యూరియా కొరత ఏర్పడినట్లు తెలిపారు. జగిత్యాలలో యూరియా నిల్వ చేసేందుకు గోడౌన్లు సైతం అందుబాటులో ఉన్నాయని, వరి పొలాలు పంటలు పొట్టదశలో ఉండడంతో పాటు మొక్కజొన్నకు యూరియా అధిక వినియోగం చేయాల్సి రావడంతో సకాలంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకురావాలని కోరగా రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు.

# ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించాలి

## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**

ఎండిపోతున్న పంటలను రైతులు కాపాడుకునేందుకు వెంటనే సాగునీరు అందించాలని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శనివారం స్థానిక రైతులతో కలసి మాజీ ఎమ్మెల్యే





రవిశంకర్ ఎండిన పంట పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో యాసంగి పంటలు చేతికొచ్చేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. గత పదేళ్ల భారాస ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం సరిపడా సాగునీటిని అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని కర్షకులు కొత్త బోర్లు వేయిస్తూ అప్పుల పాలవుతున్నారు. వ్యవసాయ బావుల్లో పూడికతీత పనుల్లో నిమగ్నమయ్యారని అన్నారు. తక్షణమే ఎల్లంపల్లి రిజర్వాయర్ ద్వారా చొప్పదండి నియోజకవర్గంలో నీళ్లను విడుదల చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించి రాజకీయాలు కాకుండా రైతుల ప్రయోజనాలపై దృష్టి సారించాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండపెల్లి అంజన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా వుండాలి

### - జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్

**సూర్య,రాయికల్**



గ్రామాల్లో పారిశుధ్యం,మంచి నీటి సరఫరా పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నర్సరీలను,పారిశుద్ధ్య పనులను పరిశీలించి, గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రానున్న వేసవికాలంలో గ్రామాల్లో చేపట్టవలసిన పారిశుధ్య పనులు,మంచినీటి సరఫరా పట్ల గ్రామ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని పారిశుధ్య పనులు చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని గ్రామాధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు కే.సుష్మా, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

### - ఎంపీడీవో చౌడారపు గంగాధర్

**సూర్య సారంగాపూర్**

వేసవికాలం సమీపిస్తున్నందున మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో చౌడారం గంగాధర్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని కోనా





పూర్, పోచంపేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న నర్సరీలను పరిశీలించారు. గ్రామంలోని డిమాండ్ మేరకు తగినట్టు మొక్కలను పెంచాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామలలో సానిటేషన్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు నరేష్, రవి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**సూర్య మల్యాల**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని తక్కలపల్లి



గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుల్తాన్, సుదర్శన్, భూసారపు రాజశేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త..

**సూర్య జగిత్యాల**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక



ఉద్యోగులైన కొడుకులు, కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంలో జిల్లాలోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్ధన పై ఆ ఉద్యోగులను పిలిపించిన హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్‌పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్‌కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్‌పై తమ తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి ఆశోక్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం,జీ.రాజ్ మోహన్,వెల్ముల ప్రకాష్ రావు,పి.హన్మంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నీటి విడుదల పై రైతుల హర్షం

### - చివరి ఆయకట్టు వరకు నీరు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ఉండేడ గ్రామ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తామని రైతులు ఎవరూ అధైర్య పడవద్దని ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. శనివారం వేమునూర్ పంప్ హౌస్ నుండి ఉండేడ గ్రామ బొట్ల చెరువు కు నీటిని వదలడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఓ వివాహ వేడుక కు గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు రైతులు సాగు నీటి సమస్య పై విన్నవించగా స్పందించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, తక్షణమే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి వేమునూర్ పంప్ హౌస్ నుండి బొట్ల చెరువుకు నీటిని విడుదల చేశారు. సమస్యపై తక్షణమే స్పందించి సాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ప్రభుత్వ విప్ కు గ్రామస్తులు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఓ ఆద్వర్యంలో ఎమ్మెల్యేకు బడ్జెట్ సిఫార్సులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిథి**

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (SIO) పెద్దపల్లి జిల్లా ప్రతినిధుల బృందం, జిల్లా కార్యదర్శి షోయబ్ ఉల్లాఖాన్ నేతృత్వంలో పెద్దపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావును శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. 2025-26 తెలంగాణ బడ్జెట్‌లో విద్య, యువజన సంక్షేమానికి సంబంధించి పలు సిఫార్సులతో కూడిన పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. విద్య, ఉపాధి, విద్యార్థుల సంక్షేమం వంటి ప్రధాన సమస్యలను చర్చిస్తూ, ఈ సిఫార్సులను రాబోయే బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యా రంగానికి తగినంత నిధులు కేటాయించకపోవడం వల్ల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో లోపాలు, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల డ్రాప్ ఔట్ శాతం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని ప్రతినిధుల



బృందం తెలియజేసింది. 3 నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కేవలం 18 శాతం మంది మాత్రమే రెండో తరగతి స్థాయి పాఠాన్ని చదవగలుగుతున్నారని, కేవలం 49 శాతం మంది మాత్రమే ప్రాథమిక గణిత ప్రశ్నలను పరిష్కరించగలుగుతున్నారని వివరించారు. ఈ లోటును తీర్చేందుకు కనీసం రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం విద్యా రంగానికి కేటాయించాలని ఎస్ఐఓ సూచించింది. తెలంగాణలో యువ నిరుద్యోగ శాతం 16.6 శాతంగా ఉండటం, జాతీయ సగటు 10.2 శాతం కంటే ఎక్కువగా ఉండటాన్ని ప్రతినిధుల బృందం ఆందోళన వ్యక్తం చేసింది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మానసిక ఆరోగ్య సహాయం, స్టార్టప్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలల అభివృద్ధిపై కూడా ప్రతినిధుల బృందం చర్చించింది. మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, బోధన సిబ్బందిని నియమించడం, మరియు అధునాతన బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడం అవసరమని వారు పేర్కొన్నారు. ఎస్ఐఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఖాజా అఫ్వాన్ మొహియుద్దీన్ మాట్లాడుతూ విద్య అనేది సమాజ అభివృద్ధికి మూలస్తంభమన్నారు. ఎస్ఐఓ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.

# చేపల చెరువులకు డి ఎల్ సి ఇవ్వాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిథి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పెద్దపల్లి జిల్లాలో మంచినీటి చెరువుల నిర్వహణ నిమిత్తం డి ఎల్ సి ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వనరులు సమృద్ధిగా ఉన్న జిల్లాలో గత ప్రభుత్వం పొలాలకు బదులు చేపల చెరువులు తవ్వుకోవడానికి ప్రోత్సహించిన విషయం తెలిసిందే. కానీ మత్స్యశాఖ అధికారులు తమ నిర్లక్ష్యంతో ఇప్పటివరకు ఒక్కరికి కూడా డి ఎల్ సీ ఇవ్వకుండా ఎన్ ఎఫ్ డి బీ ద్వారా రావలసిన సబ్సిడీలు వర్తించక నిధులు వాపసు వెళ్లాయి. మంచినీటి చెరువులకు రైతుబంధు ఇప్పటివరకు వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసాను ఆపివేశారు. మత్స్య శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో సుమారు 40 నుండి 60 మంది చేపల చెరువులు తవ్వుకొని డి ఎల్ సి ఇవ్వకపోవడంతో సబ్సిడీలు రాక అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా మొత్తంలో నూతన మంచినీటి చేపల చెరువుల అనుమతి కొరకై 43



మంది రైతులు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. వీరి చేపల చెరువుల అనుమతి కొరకై 140/సి/2020,25.05.2021 ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో డి ఎల్ సి ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో జిల్లా వ్యవసాయ, నీటిపారుదల, జిల్లా భూగర్భ జల శాఖ, జిల్లా మత్స్యశాఖ అధికారి సభ్యులుగా ఉన్నారు. నీటి పారుదల శాఖ, భూగర్భజల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నూతన మంచినీటి చేపల చెరువుల యొక్క అనుమతి కొరకు కావలసిన ఎటువంటి సర్టిఫికెట్ సమర్పించబడలేని కారణంగా 43 మంది రైతుల నూతన మంచినీటి చేపల చెరువుల అనుమతి కొరకై కావలసిన డి ఎల్ సి సర్టిఫికెట్లు ఎవరికి కూడా జారీ చేయలేదు. పక్కనే ఉన్న మంచిర్యాల జిల్లా నీటి వనరులు సక్రమంగా లేకపోయినా చేపల చెరువుల నిర్మాణం కోసం రెండు విడతల్లో 149 దరఖాస్తులు తీసుకోవడం జరిగిండి. రెండు విడుతలలో మొత్తం 53 దరఖాస్తులు తిరస్కరించారు. 33 మంది అర్హులై ఉన్నప్పటికీ చేపల చెరువుల నిర్మాణం చేయనందున తిరస్కరించడం జరిగింది. ఇవే కాకుండా ఎనిమిది మంది లబ్ధిదారుల ప్రతిపాదనలు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కు పంపారు. 47 చేపల చెరువుల నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ పద్ధతిని చూస్తే పెద్దపెల్లి జిల్లాలో చేపల చెరువుల నిర్మాణాలు చేయవద్దని ఏమైనా నిబంధనలు ఉన్నాయా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంతలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మత్స్యశాఖ అధికారులు డి ఎల్ సి లు ఇవ్వకపోవడం గల కారణాలను ప్రజలకు తెలియజేయాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించాలని చేపల చెరువుల డి ఎల్ సి ల కోసం అప్లికేషన్లు సమర్పించిన లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# దేశభక్తి, సేవా భావం పెంపొందింపుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుంది

**-పర్సనల్ మేనేజర్ సల్లా శ్యామ్ సుందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పిల్లలలో దేశభక్తి, సేవా భావం పెంపొందిం పుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుందని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ & సింగరేణి హై స్కూల్ కరస్పాండెంట్ సల్లా శ్యాంసుందర్ అన్నారు. మందమర్రి ఏరియా లోని సింగరేణి హైస్కూల్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడ న్ పావెల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ ఎస్. శ్యాం సుందర్ గారు బెడ న్ పావెల్ చిత్రపటానికి పూలమాలవేసి సర్వమత సమ్మేళనం ప్రార్థన గీతం తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కరస్పాండెంట్




శ్యాంసుందర్ మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్ వ్యవస్థాపకుడు బెడ న్ పావెల్ పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 22న ఆలోచన దినోత్సవం జరుపుకుంటారని, సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా మనందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దాం అనే సందేశాన్ని ఆయన మనకు ఇచ్చారని, అంతేకాకుండా పిల్లలలో అపార శక్తి ఉందని గ్రహించి చిన్నప్పటి నుండే వారిలో దేశభక్తి మరియు సేవా భావం పెంపొందించ గలిగితే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చు అని ఆయన విశ్వసించారు.అందుకే స్కౌట్ అండ్ గైడ్స్‌ని వారు స్థాపించారని అన్నారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించుకునేందుకు విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జె.పురుషోత్తం, స్కౌట్ మాస్టర్లు శక్తి కుమార్, గైడ్స్ మాస్టర్ కల్పలత, పాఠశాల ఉపాధ్యాయులు జె.ప్రసాద్, స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించిన డైరెక్టర్ పీ అండ్ పీ

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. నూతనంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్‌గా పదవి భాద్యతలను స్వీకరించి మొదటి సారిగా జిఎం కార్యాలయానికి విచ్చేసిన వారిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు ఇతర అధికారులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సంబంధించిన సాల్వేజింగ్ పనులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు రాజేంద్ర కుమార్, టి.రఘురాం, పి.డి.సుధాకర్, షబిరుద్దీన్, రాజేశం, మతీన్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరులో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల రాజయ్య-పోసానిల కూతురు లాస్య పెళ్లికి సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. జిడికె-2 ఇంక్లై న్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఆరెపల్లి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని సింగరేణి సెక్యూరిటీ కార్యాలయం వద్ద త్రయంబకేశ్వర ఆలయంలో జరుగుతున్న లాస్య పెళ్లికి హాజరై 50 కిలోల బియ్యం అందజేసి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం ప్రతినిధులు బుడిగే క్రాంతి, మండ సురేష్, సమ్మయ్య యాదవ్, దొంతుల సురేష్, మోతుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీజి సెట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈ నెల 23న జరిగే టీజి సెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని గోదావరిఖని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం గోదావరిఖనిలో ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే టీజీ సెట్ పరీక్షకు 528 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకుని, అందులో ఉన్న పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు.పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ రైటింగ్ ప్యాడ్ బాల్ పాయింట్ పెన్ లాంటివి వెంట తీసుకొని రావాలని, పరీక్ష ప్రారంభమయ్యే ముందు బబ్లింగ్ విషయంలో కొన్ని సూచనలు ఇవ్వబడతాయని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన గడ్డం చైతన్య(24) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హన్మకొండలోని ఒక ప్రైవేట్ హౌసింగ్ ఫైనాన్స్‌లో ఉద్యోగం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి టీ తాగుదామని ద్విచక్రవాహనంపై బయటికి రాగా వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రత్నాపూర్‌లో అంత్య క్రియలు నిర్వహించారు.

## నూతన జేఎన్టీయూ వైస్ ఛాన్సిలర్‌ను సన్మానించిన ప్రిన్సిపాల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



జేఎన్టీయూ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సిలర్ డా. కిషన్ కుమార్ రెడ్డిని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బులుసు విష్ణు వర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించి బోకే అందచేసి అభినందనలు తెలిపారు. కళాశాల కు కావాల్సిన సౌకర్యాల గురించి వివరించారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ సేవలు చిరస్మరణీయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహారాజ్ బంజరాలకు చేసిన సేవలు చిరస్మరణీయం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బంజారాలలు నిర్వహించిన సంత్ సేవ లాల్ 286 వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం సేవలాల్ ఎన్నో త్యాగా లు చేశారని గుర్తు చేశారు. ఆయన జయంతి ని ప్రతి ఏడు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. 286 సంవత్సరాల కిందట జన్మించి గిరిజనులకు ఆరాధ్య దైవంగా మారారని, మంచిని స్వీకరించి చెడును విడిచిపెట్టాలని అన్నారని పేర్కొన్నారు. హింస, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారని అన్నారు. యావత్ బంజార జాతిని సన్మార్గంలో నడిపించేందుకు ఆయన అవతరించారని, ఆయన చూపిన బాటలో ప్రయాణించాలని కోరారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం నుండి ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ గా వెళ్లారు. ఆనంతరం ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికి బంజార సంప్రదాయ దుస్తులను అందించారు. కాసేపు వారితో నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో బంజార నాయకులు రాజేష్ నాయక్, గోపాల్ నాయక్, ప్రకాశ్ నాయక్, దేవదాస్ నాయక్, నరేష్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెదలు సత్య నారాయణ, తొట్ల అంజయ్య, నాగరాజు, అజీమ్, వేగ్యారపు శ్రీహరి, కల్లెడ గంగాధర్, వర్ధినేని లింగరావు, న్యావనంది శేఖర్ తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియాలోటు రానివ్వము

**- మండలానికి 2360యూరియా బస్తాలు దిగుమతి**

**- సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుండగా సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. మండలంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను దిగుమతి చేయాలని మంత్రిని కోరినట్లు చెప్పారు. చిగురు మామిడి గ్రామానికి 9వందల బస్తాలు, రేకొండ గ్రామానికి 560 బస్తాలు, ఇందుర్తి గ్రామానికి 9వందల బస్తాలు దిగుమతి చేసినట్లు రమణారెడ్డి పేర్కొన్నారు. రైతులకు సరిపడా యూరియాను దిగుమతి చేస్తామని రైతులు ధైర్యంగా ఉండి ఒక్కొక్క రైతుకు ఎన్ని యూరియా బస్తాలు అవసరమో అన్ని బస్తాలు తీసుకోవాలని, రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు ఉంటాయని, రైతులు ఆధర్యపడవద్దని రమణారెడ్డి రైతులను కోరారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**- సహకార సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



రైతుల శ్రేయస్సు కొరకే సహకార సంఘం ఉంటుందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులోకి ఎరువులు అందిస్తున్నామని సహకారం సంఘ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి, సిఓ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ఇప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ నర్సింగాపూర్ సహకార సంఘం గోదాం వద్దకు వచ్చి ఎరువులు కొనుగోలు చేసుకోవచ్చని వారు తెలిపారు. ఇప్పటి వరకు వీణవంక మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని వారు తెలిపారు.

## రైతులకు యాసంగి పంటకు యూరియా కొరత తీర్చాలి

**- చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



యూరియా కోసం రైతుల పడిగాపులు కాస్తున్నారని ప్రభుత్వం వెంటనే యాసంగి పంటకు యూరియా కొరత తీర్చాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.. యాసంగి వరి పంట చిరు పొట్ట దశలో ఉండగా యూరియా రైతులకు అవసరము ఎక్కువగా ఉంటుందని అన్నారు. గత తమ ప్రభుత్వ హాయంలో రైతులకు ఇలాంటి కష్టాలు లేవని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం.. అధికారుల పట్టింపులేమితో సొసైటీల వద్ద రోజంతా పడిగాపులు పడుతున్నా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు వాపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఉదయాన్నే సొసైటీల వద్దకు పరుగులు తీస్తూ, రోజంతా సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. బస్తాలు దొరక్క పలు ..రైతులకు సరిపడా ఎరువులు లేకపోవడంతో ఎరువులు అందకపోవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. పీఏసీఎస్ గోదాం వద్ద ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్‌లతో రైతన్నలు బారులు దీరాల్సి వస్తున్నదని, మళ్లీ పాతకాలం వలే ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని ,రైతులను ఇబ్బందులుకు గురి చేస్తే తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

## పేద బిడ్డ పెండ్లికి రూ. 5000 అందజేసిన కావేరి సీడ్స్ ఆర్గనైజర్

**సూర్య, వీణవంక**



పేద బిడ్డ పెళ్లికి కావేరి సీడ్స్ ఆర్గనైజర్ రూ. 5 వేలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల ప్రకారం వీణవంక మండలం కోర్కల్ (జంగం పల్లి) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి. రిజ్వానా వివాహం నేడు జరుగుతుంది. గ్రామంలోని కొంత మంది దాతల సహకారంతో వివాహం చేస్తుండగా ఈ విషయాన్ని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో తెలుసుకున్న కోర్కల్ గ్రామ కావేరి సీడ్స్ ఆర్గనైజర్ అంబాల కిరణ్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం పెళ్లికూతురు తల్లి అలీమాకు అందజేశారు. రిజ్వానా తండ్రి ఇబ్రహీం గత ఐదు సంవత్సరాల క్రితం చనిపోవడంతో చాలా నిరుపేదరికంలో కుటుంబం జీవనం సాగిస్తున్నారు. అంబాల కిరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుపేద కుటుంబాలకు మా కావేరి సీడ్స్ ఆర్గనైజేషన్ తరపున సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు ఎండి. షాబొద్దీన్, గూడెపు సమ్మయ్య, చల్లూరు మాజీ వార్డ్ మెంబర్ రాయణవేణి అంజి, అంబాల సదానందం, సంగి రాజు, పూదరి సాయి, అమృత, అజయ్, రాయనవేణి సదయ్య, కుమార్, రఘు, మహమ్మద్ అజారుద్దీన్, ఎండి. లాల్ మహమ్మద్, ఎండి. జాఫర్, కుటుంబ సభ్యులు ఎండి. అంకూష్, ఎండి. మహమ్మద్, అలీమా, ఎండి. అమీర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేయండి

**సూర్య, హుజురాబాద్**



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24 న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని అన్నారు. దాడుల నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించి అందులో నిర్మాణాల కోసం అనుమతులు ఇవ్వాలని అన్నారు. హుజురాబాద్‌లో ఇచ్చిన స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరింపజేసి ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు అందించాలని అన్నారు. పలు సమస్యలపై చేపట్టే నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు

**సూర్య ఇబ్రహీంపట్నం**




ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఆటపాటలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్‌తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో మేడిపల్లి సత్యం విస్తృత ప్రచారం

**సూర్య, చొప్పదండి**



కాంగ్రెస్ పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, జాబ్ క్యాలెండర్ రూపొందించి వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రాబోవు రోజుల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాక పట్టభద్రుల ప్రతీ సమస్యని నరేందర్ రెడ్డితో పాటు నేను కూడా అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన మహిళా కాంగ్రెస్ నేతలు

**సూర్య, హుజురాబాద్**



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు రియాజ్‌ను శనివారం హుజురాబాద్ పట్టణంలో మహిళా కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు. రియాజ్ లాంటి గొప్ప మేధావి పదవి పొందడం కాంగ్రెస్ వాళ్ళనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలు పుష్పలత సుశీల, లంకదాసరి లావణ్య, కుల రాధ, మల్లీశ్వరి, కరీమా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విద్యార్థుల కంటి పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు కంటి సమస్యలు లేకుండా ఉండేందుకు గాను ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వెలుగు పరీక్షలు శనివారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొనసాగాయి. హుజురాబాద్ డివిజన్ లోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే పిల్లలందరికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపు సమస్యలున్న పిల్లలకు అద్దాలను ఉచితంగా కంటి వెలుగు పథకం ద్వారా ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బంది పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. శనివారం వరకు సుమారు 450 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలతి, డాక్టర్ మొగిలి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, శ్యామ్ పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

**సూర్య కోనరావుపేట**



రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోనరావుపేట బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల్కర్ బాలాజీ కోరారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్లో నిర్వహించిన పచ్చిస్ ప్రభారీ సమావేశానికి కోనరావుపేట మండల బిజెపి నాయకులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. మోడీ నాయకత్వంలో దేశం పురోగమిస్తుందన్నారు. ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయని మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు, అసరి దేవరాజు యాదవ్, అంబోజి లక్ష్మీనారాయణ, సురేష్ గౌడ్, జితేందర్ రెడ్డి, సాయికుమార్, ప్రదీప్, గంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత

- సబ్సిడీ, సంక్షేమంపై 'సుప్రీం' వాఖ్యలు విచారకరం
- ఉన్నత న్యాయమూర్తుల అభిప్రాయం సరికాదు
- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్



**సూర్య కొత్తపల్లి**

పేదల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, సంక్షేమ పథకాల వల్ల కూలీలు, పేదలు పరాన్నజీవులుగా మారుతున్నారని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు చెందిన జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఏ.జీ.మాసిహ్‌లు ఇటీవల చేసిన వ్యాఖ్యలు అత్యంత విచారకరం అని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ అన్నారు. ఢిల్లీలో ఇల్లు లేని పేద ప్రజలకు ఆశ్రయం కల్పించాలంటూ సుప్రీంకోర్ట్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాఖ్యలపై విచారణ సందర్భంగా జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఏ.జి.మాసిహ్ లతో కూడిన ధర్మాసనం పలు తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చెయ్యడం సరి కాదన్నారు. ఏపని చేయకుండానే పేదలకు రేషన్, డబ్బులు అందడం వల్ల పేదలు సోమరిపోతులుగా మారి, రైతులకు కూలీలు దొరకడం లేదని వ్యాఖ్యానించడం అసమంజసం అన్నారు. దేశంలో కోట్ల మందికి గ్రామాల్లో పనులు లేక, చదువుకున్న యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు లేక, తినడానికి తిండి లేక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని సర్వోన్నత న్యాయస్థానం గుర్తించాలన్నారు. పనులు లేక, తిరిగి తమ సొంత గ్రామాలకు చేరుకోవడానికి చేతిలో డబ్బులు లేక, సరైన రవాణా సౌకర్యాలు లేక, ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ధర్మాసనం గుర్తించాలన్నారు. మన దేశంలోని పాలక ప్రభుత్వాలు, లక్షల కోట్లు రూపాయల ప్రజా ధనాన్ని కార్పొరేట్, పెట్టుబడిదార్లకు కట్టబెడుతున్న విషయం ఈ న్యాయమూర్తుల దృష్టికి రాకపోవడం విచారకరమన్నారు. లక్షల కోట్లు ప్రజల సొమ్ము కాజేస్తున్న కార్పొరేట్ పెట్టుబడిదారులను మరచి, పేదలకిస్తున్న సంక్షేమం, సబ్సిడీలను వ్యతిరేకించడం దుర్మార్గమన్నారు. సమాజంలో వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, సంక్షేమ పథకాలు నడవలేని వ్యక్తికి ఊతకర్రలాంటిదని గుర్తెరగాలన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ఉపాధిహామీ చట్టం పేదలకు కొంత ఊరట కలిగించిందని, సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్ల కూడా ఈ పథకం నిర్వీర్యం అవుతుందన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊతమిచ్చేలా ఇలాంటి సుప్రీం కోర్టు న్యాయమూర్తుల వ్యాఖ్యలు ఉండటంవల్లనే ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ సుబ్రహ్మణ్యం ఆ వాఖ్యలను సమర్థించారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశ ఉన్నత న్యాయస్తానానికి మాయని మచ్చ అని, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# యూరియా కొరత సృష్టిస్తూన్నా డీలర్లపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సంపత్

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో ఫర్టిలైజర్ డీలర్లు కావాలని కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ పొటాష్ కొంటేనే యూరియా ఇస్తామని అంటున్న డీలర్లపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ సోసైటి వద్ద కార్యకర్తలు రైతులతో సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపత్ మాట్లాడుతూ గత 20 రోజులుగా జిల్లాలోని ఫర్టిలైజర్ యూరియా డీలర్లు తమ గోదాములలో యూరియాను నిర్వహించుకొని యూరియా కోరుతుందని కంపెనీలు సరిపడా సరిపడా చేయట్లేదని ప్రచారం చేసి ఎక్కువ ధరకు యూనియన్ అమ్ముతున్నారని అన్నారు దీనిపైన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విజిలెన్స్ అధికారుల ద్వారా వ్యవసాయ అధికారులతో యూరియా డీలర్ల గోదాము తనిఖీ చేసి అక్రమంగా నిలువ చేసిన యూరియా బత్తాలను బయటకు తీసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. దుకాణంలో పోటాస్ కొంటేనే యూరియా ఇస్తామని కండిషన్ తో దుకాణదారులు రైతులను నిట్ట నిలువున్న దోచుకుంటున్నారని అన్నారు. పొలాలు వేసి నెల నుంచి నెల 15 రోజులు కావస్తున్న తరుణంలో వారికి అందరూ కలుపు చేసి ఎరువులు చల్లుదామని సమయంలో వ్యాపారవేత్తలు కావాలనే ఎక్కువ ధరకు అమ్ముకోవడానికిఈ విధమైన ప్రచారానికి తెరలేపారని అన్నారు. దీంతో రైతులు ఊర్లోకి యూరియా లోడ్ రాంగానే వందలాదిగా సొసైటీల దగ్గర ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల దగ్గర గంటల తరబడి లైన్లో కట్టి యూరియాతోపాటు అవసరం లేకున్నా ఇతర రసాయన మందులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎప్పటికైనా దీనిపైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకుంటే రైతులందరికీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ మాతంగి శంకర్ కమిటీ సభ్యులు చిలుకూరి బాలయ్య,మాధన వీరయ్య, కాల్వ సురేష్, కసాడి పవన్,వి కూమార్, మాతంగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగాలు

- నిరుద్యోగులకు బిజెపి చేసింది శూన్యం - గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్

**సూర్య, హుజురాబాద్**




త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంతో ప్రభుత్వానికి నైతిక మద్దతు లభిస్తుందని, దాంతో నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు రియాజ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో కొత్త చరిత్ర మొదలైందని, రాష్ట్రంలో కేసిఆర్ ప్రస్తావన ముగిసిపోయిందని, ఈ ఎన్నికలు రాహుల్‌కు, మోడీకి మధ్య, ప్రణవ్ బాబుకు, కౌశిక్ రెడ్డికి మధ్య జరిగే ఎన్నికలుగా భావించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేసిందని అన్నారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు సామాన్య మానవుని విజయమని, తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో చేయడంలో బిజెపి టాప్‌లో ఉందని, విజయ పథంలో ముందున్నం కాబట్టే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పదేళ్ల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, 2014 ఎన్నికల సమయంలో ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో 2 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తారీఖున జీతాలు అందిస్తున్నా మని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే, బిజెపి వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని అన్నారు.

**- ఇద్దరు మంత్రులు ఉన్నా తెలంగాణకు లాభం లేదు**
**వి. ప్రణవ్ బాబు**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి అన్యాయం చేసిందని, 8 మంది ఎంపిలు ఉన్నా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నాయని అన్నారు. ఫీజు రిఎంబర్స్ మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని గుర్తు చేశారు. ట్యూషన్ చెప్పుకునే సాధారణ స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, శాసన మండలిలో బలంగా కొట్లాడతారని అన్నారు. త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని అన్నారు. రానున్న మూడు నెలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, కొల్లూరు కిరణ్ కుమార్, మేకల తిరుపతి, గూడూరు స్వామి రెడ్డి, కాజీపేట శ్రీనివాస్, ఆలేటి సుశీల, పుష్పలత, నేరెళ్ల మహేందర్ గౌడ్, రాజు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జ్యోతి నగర్‌లోని గుజ్జుల రామ కృష్ణారెడ్డి నివాసంలో డాక్టర్.తక్కలపల్లి రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే,మాజీ మేయర్ వరంగల్, రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్,వంగల సమిరెడ్డి, కరీంనగర్ బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు, గుజ్జుల రామ కృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, గంటల రమణారెడ్డి, దుగ్యాల సత్యనారాయణ రావు ఇంకా ఇతర నాయకులతో సమావేశం అయినారు. ఈ సమావేశంలో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల గది నిర్మాణం కొరకు విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**




శ్రీ సరస్వతీ విద్యా పీఠం ద్వారా నిర్వహింపబడుచున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరీనగరమును ఇంటర్నేషనల్ స్కూల్‌గా మార్పు చేయుటకు విద్యాపీఠం సంకల్పించినది. అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణంలో ఒక గదికి కి. శే. బన్నా పాపమ్మ - వెంకటి జ్ఞాపకార్థం వారి కుమారుడు బన్నా సుధాకర్ రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు) విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, తాటి రాజేశ్వరరావు, చందా సుధాకర్, శ్రీరాం మొండయ్య, కేశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్‌ల స్వచ్ భారత్

**సూర్య కరీంనగర్ టౌన్**




శాతవాహన యూనివర్సి టీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లోని డిగ్రీ కళాశాల సహకారంతో స్వచ్ఛతాహి సేవ 24-25లో భాగంగా ఈరోజు శాతవాహన యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగిందని యూనివర్సిటీ కోఆర్డి నేటర్ డాక్టర్ ఈ. మనోహర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడం మానుకోవాలని తద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. నాకోసం కాదు నీకోసం అనే నినాదంతో ఎన్ఎస్ఎస్ పనిచేస్తుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ మనోహర్, ఓఎస్డి వి సి డాక్టర్ హరికాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, విజయ్ ప్రకాష్, డా. సునీత, బి. మహేష్, అనిల్ కుమార్ వివిధ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ పెంపునకు కేంద్ర మంత్రి భరోసా..

- హర్షం వ్యక్తం చేసిన జాతీయ సంఘర్షణ సమితి జిల్లా కన్వీనర్ గడప కోటేష్ కుమార్

**సూర్య కొత్తపల్లి**

పింఛనుదారుల కనీస పెన్షన్ పెంపుదలకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మనుసుక్ మాండలియ ఒక ప్రకటన చేస్తూ భరోసా ఇచ్చారు. ఈ ప్రకటనను పురస్కరించుకొని. జాతీయ సంఘర్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఈపీఎస్ పింఛనుదారుల జాతీయ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కమాండర్ అశోక్ రావత్ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర సింగ్ కార్యదర్శి రమేష్ బహుగుణ తదితరులు ఢిల్లీలో కలసి విన్నవించినట్టు తెలిపారు. ఇతర డిమాండ్లను సైతం దశలవారీగా పరిష్కరించుకున్నందుకు కేంద్రము సానుకూలంగా స్పందించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కేటీఆర్....నోరు హద్దులో ఉంచి మాట్లాడు

**- నువ్వెంత నీ బతుకెంత.... - నీ చిట్టా అంతా నా దగ్గరుంది...**
**- కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదే**
**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కేటీఆర్....నోరు హద్దులో ఉంచి మాట్లాడు. ..నువ్వెంత నీ బతుకెంత....నీ చిట్టా అంతా నా దగ్గరుంది...సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా అని... రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని, వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేటీఆర్ కు పనీపాట లేదు. ప్రజలెవరూ దేఖడం లేదు. ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి పారిపోయినోడు. కాంగ్రెస్‌కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే. అందుకే కాళేశ్వరంలో, ఫోన్ ట్యాపింగ్, బామ్మర్థి ఫాంహౌజ్ లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. అంటే నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. నీది బిచ్చపు బతుకు. ఇంకా నీ అహంకారం పోలే. నీ బతుకంతా నా దగ్గర ఉంది. పర్సనల్ గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. కేసీఆర్ అనేటోడు




లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి. తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి. అయ్యపేరు చెప్పి బతుకతలే అని అన్నారు.నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను నేను. మీ అయ్య ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్ ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీది. నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీయే. అందుకే మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ కు మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. యూజ్ లెస్ ఫెలో... నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడతరు. నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నాం. డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే... వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కేసీఆర్ పైన, మోదీ పాలనపై ఎవరేం చేశారో? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి అని అన్నారు.మరోవైపు ఎస్ఎల్ బీసీ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన సాయం అందించాలని కోరారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికే 'దర్బార్'

**- వ్యక్తిగత కారణాల వల్ల వచ్చే మానసిక ఒత్తిళ్లు ప్రమాదకరం**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు**

సూర్య-గోదావరిఖని

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ పార్టీ, క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూఆర్‌టి) సిబ్బంది, అధికారులకు శనివారం ఇక్కడి కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి స్వీకరించారు. సిబ్బంది చెప్పిన సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఏలాంటి సమస్యలు ఉన్నా దర్బార్ లో చెప్పాలని, ఇబ్బందిగా ఉంటే నేరుగా అతడు కలిసి చెప్పుకోవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి సిబ్బంది విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుం దని, క్రమ శిక్షణ, ప్రణాళిక బద్ధంగా విధులను సక్రమంగా నిర్వహించడం ద్వారా ఒత్తిళ్ళను అధిగమించవచ్చునని అన్నారు. వ్యక్తిగత కారణాల ద్వారా వచ్చే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకర మని, ఈ ఒత్తిళ్ల ద్వారా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందని హెచ్చరించారు. కొన్ని సంద ర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడే ప్రమాదం ఉందని, ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు భార్య, పిల్లల గురించి ఆలోచించాలని ఆయన కోరారు.



సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్‌కి, తెలంగాణ పోలిస్ కు మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్‌కి వెళ్ళినప్పుడు ఇబ్బందులు ఉంటే అక్కడి అధికారులకు తెలియజేసి క్రమశిక్షణ, మంచిప్రవర్తనతో విధులు నిర్వహించాలని సీపీ సూచించారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్‌సి.రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

సూర్య మంథని రూరల్



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం మంథనిలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలంలోని మైదుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహెూత్సవం మరియు రచ్చ పల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ద్వజ శిఖర యంత్ర స్థిర ప్రాణ ప్రతిష్ఠ మహెూత్సవం కార్యక్రమములో మరియు పోచమ్మ వాడలో శివనాగేంద్ర దేవాలయ ప్రాంగణంలో ఉత్తర బోయలింగం జీర్ణోధ్ధారణ మరియు పునః ప్రతిష్టాపన కార్యక్రమములో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న రామగుండం పోలీసులు

సూర్య-గోదావరిఖని



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపడం, శనివారం ఓ వ్యక్తి వైజాగ్ ఇక్కడికి గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడానే పక్కా సమాచారంతో రామగుండం పోలీసులు అతన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే రామగుండం ఎస్సై సంధ్య రాణి తన సిబ్బంది రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలో పెట్రోలింగ్ చేసే క్రమంలో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఓ వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళ్లడాన్ని గమనించారు. వెంటనే పోలీసులు అతన్ని ఆపి సోదా చేయగా అతని బ్యాగులో గంజాయి లభ్యమయింది. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా హైదరాబాద్ శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుళ్ల రామ కృష్ణగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. రెండు లగేజీ బ్యాగులలో గంజాయి తో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగాడు. తమ ఉన్నతాధికారులకు వచ్చిన పక్క సమాచారంతో అతన్ని అదుపులోకి తీసుకొని రెండు బ్యాగుల్లో ఉన్న 15.904 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగా దాని విలువ రూ.7,95,200 గా ఉంటుందని ఎస్సై సంధ్యారాణి తెలిపారు.

## నాటు సారా తయారీ చేస్తే కఠిన చర్యలు

**- బావుసాయిపేటలో ఎక్సైజ్ అధికారుల దాడులు**
**- 1000 కేజీల బెల్లం స్వాధీనం**

సూర్యకోనరావుపేట



నాటు సారాను తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం కోనరావుపేట మండలం బావుసాయి పేట పరిధిలోని రామన్న పల్లెలో సిరిసిల్ల డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శైలజ, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బత్తుల లచ్చయ్య అనే వ్యక్తి వద్ద వెయ్యి కేజీల బెల్లం స్వాధీన చేసుకుని, కేసు నమోదు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారీ, సారా తయారీ ముడిసరులను విక్రయించే వారి సమాచారం ఉంటే ఎక్సైజ్ అధికారులకు తెలపాలని,వివరాలను గోప్యంగా ఉంచుతా మన్నారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది సర్దార్ ఆలీ, నరేష్, రాజు, మల్లేష్, యోగి వర్మ, కిషోర్ కుమార్, శంకర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా త్రాగునీటి కొరత రాకుండా చర్యలు

**- మార్చి 10 లోపు ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

సూర్య జగిత్యాల ప్రతినిధి

రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఇంటి పన్నులు పూర్తిగా వంద శాతం వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో ఎంపీఓ ఏపీవో లు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయా మండల వారీగా



ఉపాధి హామీ కూలీల పెంపు సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పెంపు కోసం ఒక్కొక్క గ్రామంలో 50 మందికి తక్కువ కాకుండా ఉపాధి హామీ కూలీలను పెంచాలని అధికారులకు ఆదేశించారు.ఈజీఎస్ పనులపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని వెళ్లాలని ఎంపీఓలకు ఆదేశించారు. మార్చి నెల 10 తేదీ వరకు ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు.వేసవికాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్క గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో త్రాగునీరు అందించే చేతిపంపులు త్రీఫేస్ టూ పేస్ మోటర్లు రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.నర్సరీలు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్ని నర్సరీలలో రిజిస్టర్లను పక్కాగా నమోదు చేయాలని అన్నారు.వేసవికాలం నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా నీటి సదుపాయం కల్పించి మొక్కలను సంరక్షించాలని నర్సరీలో ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు.జిల్లాలో పెండింగ్ ఉన్న ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసినా వాటిని రెన్యువల్ చెయ్యాలని అలాగే జిల్లాలో పెండింగ్ ఉన్న 12 సెల్ టవర్ దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ రఘు వరుణ్, డిపిఓ, మధన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# స్కౌట్స్ అండ్ గైడ్స్ స్వచ్ఛంద, రాజకీయేతర, విద్యా ఉద్యమం

## - ఆర్జీ-1 ఏరియా డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు

**సూర్య-గోదావరిఖని**

స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది యువత కోసం స్వచ్ఛంద, రాజకీయేతర, విద్యా ఉద్యమం అని సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1 డీజీఎం(పర్సనల్) దేవర కిరణ్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం ఇక్కడి సింగరేణి బాడెన్ పావెల్ పార్క్ లో స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బాడెన్ పావెల్ 168 జన్మదినం, వరల్డ్ థింకింగ్ డే వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కిరణ్ బాబు ముందుగా బాడెన్ పావెల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యత, విశ్వసనీయత, చొరవ, నాయకత్వం, స్వీయ నియంత్రణ వంటి లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగ



పడుతుందని అన్నారు. బోయర్ యుద్ధ సమయంలో బాడెన్-పావెల్ "గైడ్ టు స్కౌటింగ్" రాయడం జరిగిందని, ఇది 1903లో ప్రచురించబడి, అత్యధికంగా అమ్ముడైన పుస్తకంగా నిలిచిందని చెప్పారు. మొదట్లో ఈ పుస్తకం సైనిక ప్రయోజనాల కోసం ఉద్దేశించబడింది అయినప్పటికీ యుద్ధం తర్వాత, యువకులకు జీవితంలో మరింత అర్థాన్ని ఇవ్వడానికి దీనిని కేంద్రంగా ఉపయోగించవచ్చని అతను భావించడంతో ఇది స్కౌట్ ఉద్యమాల సృష్టికి దారి తీసిందని కిరణ్ బాబు గుర్తు చేశారు. అనంతరం వివిధ పాఠశాల నుండి వచ్చిన 200 మంది స్కౌట్ అండ్ గైడ్స్ లతో శాంతి, ప్రగతి యాత్ర చేపట్టారు. అనంతరం స్కౌటింగ్ గురించి వివిధ మెలుకువలను రెస్క్యూ టీం ఫస్ట్ ఎయిడ్ చికిత్స గురించి, ప్రాణప్రాయ పరిస్థితిలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ కు వివిధ ఆటల పోటీలు, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు కె.స్వామి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హనుమంత రావు, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, స్కౌట్ మాస్టర్లు గట్టుమల్లు, కె.బుచ్చయ్య, ఎ.దేవేందర్, కుమార్, రాజయ్య, సాంబయ్య, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## పలు పేద కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోకుల్ నగర్ లో పేద కుటుంబానికి చెందిన గోపు రాజయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపిటిసి-2 బోనాల వెంకటస్వామి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు రూ.2000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా గోకుల్ నగర్ కు చెందిన దుర్కి లక్ష్మి మల్లు, నరిగే పెద్ద మల్లయ్య లు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించగా ఒక్కొక్కరి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మా ఫౌండేషన్ ద్వారా ప్రతి పేద బాధితుడికి సాయం అందించాలనే లక్ష్యంతోనే మా సంస్థ పనిచేస్తుందని అలాగే నిస్వార్థంగా పేద వారికి సాయం అందించడమే మా ఫౌండేషన్ సభ్యుల లక్ష్యమని ఈ సందర్భంగా బోనాల వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, కామ సంతోష్ లతో పాటు గోకుల్ నగర్ కి చెందిన కుల పెద్దలు ఐన నరిగే మల్లేష్, కోరే బీరయ్య, కొమ్ము షేరాలు, తూండ్ల రాజన్న, కొమ్ము మల్లేష్, గోపు పర్వతాలు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులవివాహ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాంపల్లి కూడలిలో కేంద్ర రవాణా పర్యాటక సాంస్కృతిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు, టీజీ వెంకటేష్ రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు, ఆర్య వైశ్యులు టిడిపి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుగొండ వాసవి మాత ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వాసవి మాతకి పట్టు వస్త్రాలు సమర్పించడంలో టీజీ వెంకటేష్ పాత్ర అమోఘం అని సందర్భంగా ఆర్యవైశ్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయించు సదాశివ్ గుప్తా, అక్కినపల్లి రవి కిరణ్, సత్యనారాయణ, సంతోష్, రేణిగుంట సతీష్, అజయ్, ముత్యం శ్రీను, కాసం విజయ్, లక్ష్మణ్, ఇరుకుల సంతోష్, గుప్తాలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ మహారాజ్ స్వప్నంను సాకారం చేసిన కేసీఆర్

### - బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ

**సూర్య - కథలాపూర్**



సంత్ సేవలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఅర్ దేనని బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో సంత్ సేవ లాల్ 286 వ జయంతి వేడుకలకు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. మా తండాలో మా రాజ్యం అనే చిరకాల ఆకాంక్షను నెరవేర్చి గ్రామ పరిపాలనలో బంజారాలను భాగస్వాములను చేశామని గుర్తు చేశారు. సమస్త జీవకోటి మాతృ రూపం గా వెలసిన అమ్మ భవానిని అమ్మగా పూజించాలే తప్ప ఫలితం ఆశించవద్దని బంజారలకు బోధించిన గొప్ప వ్యక్తి సేవాలాల్ అని, హింస పాపమని, మత్తు, దూమ పానం శాపమని హితవు పలికి బంజార జాతికే కాదు యావత్ ప్రపంచ కులాలకు ఆదర్శ పురుషుడని అన్నారు. బంజార జాతిని సన్మార్గంలో నడిపించేందుకు ఆయన అవతరించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంత్ సేవ లాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ప్రకాష్ నాయక్, ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్, లక్పతి నాయక్, దేవదాస్, నరేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సీడ్స్ భూమరెడ్డీ, రవి, కిరణ్ రావు, వేంకటేశ్వర రావు, లింబాద్రి ఉన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట కు చెందిన భద్రయ్య కూతురు వివాహా నికి మండల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అందించారు. రత్నాపూర్ సంఘం నుండి 50 కేజీల బియ్యం, లద్నాపూర్ సంఘం నుండి 15 కేజీల నూనె, నాగేపల్లి సంఘం నుంచి 500 రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కవరం శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి లక్కపురం శ్రీనివాస్ చారి, కోశాధికారి లెక్క పురం రమేష్, రత్నాపూర్ సంఘం అధ్యక్షుడు కలికోట జనార్ధన్ చారి, ప్రధాన కార్యదర్శి కలికోట భూమయ్య చారి, కోశాధికారి రామగిరి రాజు, ముఖ్య సలహాదారుడు కలికోట బ్రహ్మం చారి, తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డ పెండ్లికి 50 కిలోల బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కోర్కల్ (జంగం పల్లి) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి. రిజ్వానా వివాహం ఈనెల 23న జరిగే విషయం విధితమే. ఈ విషయాన్ని తెలుసుకున్న అన్న ఛారిటబుల్ ట్రస్ట్ వారు వివాహానికి 50 కిలోల బియాన్ని పెండ్లి కూతురు తల్లి కి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ నిరుపేద కుటుంబానికి చెందిన రిజ్వాన వివాహానికి ఇంకా చాలా మంది దాతలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, రాయణవేణి కుమార్,



రవి, కుటుంబ సభ్యులు ఎండి. మునీర్, ఎండి. అజర్, అలీమా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మద్దెల ఓదెలు ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. మాజీ ఎంపిటిసి మద్దెల ఓదెలు రోడ్డు ప్రమాదంలో గాయపడగా కరీంనగర్ లో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో ఇక నాలుగో శనివారం సెలవు

### -వైస్ ఛాన్సిలర్ డా. కిషన్ కుమార్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

జేఎన్టీయూ కళాశాలకు ఇక నాలుగో శనివారం సెలవు ప్రకటి స్తూ నూతన వైస్ ఛాన్సిలర్ డా. కిషన్ కుమార్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు రెండవ శనివారం సెలవు ఉండేది. గతంలో నాలుగో శనివారం కూడా సెలవు ఉండేదని ఉద్యోగ సంఘాల నాయ కులు నూతన వైస్ ఛాన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సెలవు ఇవ్వడం జరిగింది.

## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పై సమీక్ష సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన మందమర్రి ఏరియాలోని శాంతి ఖని భూగర్భ బొగ్గు గని (పున ర్నవీ కరణ) ప్రాజెక్టుకి సంబంధించి తేది: 06.03.2025 న ఉదయం 11.00 గంటలకు, శాంతిఖని పాత మైన్ ఆఫీస్ సమీపంలో నిర్వహించబోయే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ గురించి సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకి సంబంధించి, జి.ఎం జి.దేవేందర్ గారు అధికారులకు తగు సూచనలు, సలహాలు అందచేశారు. అదే విధంగా చేపట్టవలసిన పనుల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, శాంతిఖని ఏజెంట్ ఖాదీర్, ఐఈడీ డీజీఎం రాజన్న, పర్స నల్ మేనేజర్ సల్లా శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి వెంకటరెడ్డి, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎస్టేట్ అధికారిని స్వప్న, ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయిన్పల్లి మండలంలోని కోరేం,దుంద్రపెల్లి,అనంతపల్లె, బూరుగు పల్లి,గ్రామాలలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా బోయిన్పల్లి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టభద్రుల దగ్గరికి వెళ్లి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుశ రవీందర్,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జంగం అంజ య్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు,రోమాల అజయ్, మాజీ ఎంపీటీసీలు సంభ లక్ష్మీరాజ్యం,ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల వంశీ, జాగిరి శోభన్, జంగ సత్యం,పురుషోత్తం రెడ్డి సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,తిరుపతి రెడ్డి,రోమాల అజయ్, రవీందర్ రెడ్డి, పెంచాల సత్తయ్య, నారాయణ,పోలే కొమురయ్య, అనంత రెడ్డి, మునీందర్,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సర్వే కు 10 దరఖాస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలలోని సామాజిక సర్వే కు 10 దరఖాస్తులు అందాయి. ఈ నెల 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేలో పాల్గొనని వారి కొరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 10 దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయని ఎంపిడివో బద్రి శైలజారాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు కీలక పాత్ర వహించాలి

## -ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

-సూర్య- కోరుట్ల

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీలక పాత్ర వహించాలని కోరుట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు .కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రవీందర్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 గంటలు నిరంతరాయం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నాం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కమిట్మెంట్తో ఈ ప్రభుత్వాన్ని నడుపుతూ అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారు కమిట్మెంట్ ఉన్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు .కావున మేధావులు విద్యావంతులు ఆలోచించాలని కోరారు. నరేందర్ రెడ్డి ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి రేపు ప్రతి ఒక్కరి



కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నామని గత ప్రభుత్వాలు పదేళ్లలో చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ తో ఉద్యోగ కల్పన చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 లక్షల 45 వేల కోట్లు ఉంటే కేవలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని 1 లక్ష 45 వేల ఓట్లు ఉన్నాయన్నారు. అలాగే కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 8763 ఓట్లు ఉన్నాయని అందులో 8 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన 11 నెలల్లో 54 వేల ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని కావున కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని ఆయన గతంలో ఇండ్లలోకి వెళ్లి ట్యూషన్ చెప్పేవారని సుమారు 20 30 కిలోమీటర్ల దూరం వెళ్లి ట్యూషన్ చెప్పిన గొప్ప వ్యక్తి నరేందర్ రెడ్డి అన్నారు. కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలో సుమారు 3900 ఓట్లు ఉన్నాయని ఆ ఓట్లన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి పడే విధంగా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది కావున నాయకులు కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత , జిల్లా ఉపా ధ్యక్షురాలు సోగ్రాభి, ఎంబేరి సత్యనారాయణ చిటి మెల్లి రంజిత్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ,పుప్పాల ప్రభాకర్, ఎంబెరి నాగభూషణం ,సంఘ లింగం ,చిట్యాల లక్ష్మీనారాయణ ,ఎడ్ల రమేష్ , పసుల కృష్ణ ప్రసాద్ సదుల వెంకటస్వామి ,రిజ్వాన్ ,తెడ్డు విజయ్ పాషా చంద్రశేఖర్ అజయ్ ,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డినీ ఎమ్మెల్సీగా గెలిపించండి

## -మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి ప్రచారం

సూర్య జగిత్యాల అర్బన్



కాంగ్రెస్ పార్టీ పక్షాన పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వూట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి కోరారు.శనివారం జగిత్యాల పట్టణంతో పాటు పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామంలో శోభారాణి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా శోభారాణి మాట్లాడుతూ విద్యా సంస్థలు నెలకొల్పి గత కొన్నేళ్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నరేందర్ రెడ్డి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల, మెదక్, సిద్ధిపేట, నిర్మల్, కామారెడ్డి, ఆసిఫాబాద్, తదితర ప్రాంతాల్లోనీ ప్రజలు,నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు సుపరిచితుడని తెలిపారు.నిరుద్యోగులు, యువతకు ఉపాధి అవకాశాల కోసం పోరాడే నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆమే విజ్ఞప్తి చేశారు.నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ పట్టణాల్లో, కార్పొరేషన్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం పోలింగు స్టేషన్లు ఏర్పాటు చేసిందని ఈనెల 27 న వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని పట్టభద్రులను కోరారు. అలాగే జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డులో కాంగ్రెస్ నాయకులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మానపురి మహేష్, సిరిపురం మహేందర్,పెండెం మహేందర్, అనుమల్ల చంద్రం,ఆడెపు రాజేష్, కొప్పు తిరుపతి యూత్ కాంగ్రెస్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి,నాయకులు, పట్టభద్రులు సత్యనారాయణ, గంగయ్య, రాజేందర్ రెడ్డి,ఎన్నం మధుకర్ రెడ్డి,లక్ష్మణ్, రమేష్, గౌతమ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోనిర్వహించే టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయండి

## - ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్- ఇల్లంతకుంట మండల కేంద్రంలో టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరణ

సూర్య, ఇల్లంతకుంట.



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24, 25 తేదీలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ విద్యార్థులు%శీ%దరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు ఇలాంటి టాలెంట్ టెస్టులు విద్యార్థులందరూ ఇలాంటి పోటీ పరీక్షలు రాసి వచ్చే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 24, 25 తేదీలలో జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే విద్యార్థులు చదువులో ముందుండాలని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు వారి లోపల భయాన్ని పోగొట్టి త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు.24న సిరిసిల్ల డివిజన్ వ్యాప్తంగా 25న వేములవాడ డివిజన్ వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఇట్టి టాలెంట్ టెస్టులు పరీక్ష ఫీజు 30 రూపాయలు ఉంటుందని తెలిపారు.టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విద్యార్థులు ఫిబ్రవరి 23 తేదీ లోపు ఎస్ఎఫ్ఐ నాయకుల లేదా సంబంధిత పాఠశాలలో వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు గుండెల్లి కళ్యాణ్ 7815924830, జాలపల్లి మనోజ్ 9441760430 మల్లారపు ప్రశాంత్ 9908246341 లను సంప్రదించాలని కోరారు.

# నరేందర్ రెడ్డికి మద్దతుగా 'ఆది' ప్రచారం

సూర్య వేములవాడ



వేములవాడ పట్టణంలోని వైష్ణవి, ధార్మిక వివేకానంద జూనియర్ కళాశాలలోప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెదక్- అదిలాబాద్- కరీంనగర్- నిజామాబాద్ పట్టబద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా అభివృద్ధి పనులు జరిగాయని, పట్టభద్రుల కొరకై కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన నరేందర్ రెడ్డిని ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఎలక్షన్లలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక డిగ్రీ కళాశాల చైర్మన్ గుండా శ్రీకాంత్, వైష్ణవి డిగ్రీ కళాశాలల డైరెక్టర్స్ ఓరగంటి విష్ణు ఆరేపల్లి శ్రీనివాస్, వివేకానంద జూని యర్ కళాశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు

సూర్య మల్యాల



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీ గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు మల్యాల మండల కేంద్రంలో శనివారం ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల ఓటర్లు ను ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూస వెంకన్న తాళ్ల హరినాథ్ జగదీశ్వర్ రాజేశ్వర్ రెడ్డి విశ్వనాథ్ భోగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన విద్యార్థులు

సూర్య - కథలాపూర్

మండలంలోని ఊట్ పల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. మండలంలోని భూషణ్ రావు పేట గ్రామ శివారులోని మల్లన్న ఆలయానికి విద్యార్థులను తీసుకెళ్లి ఆ దేవాలయం ప్రాముఖ్యతను మండల కంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి లు వివరించారు.చుట్టూ ప్రదేశాల్లో రైతులు వేసిన పంట పొలాల పండించే విధానం గురించి విద్యార్థులకు తెలిపారు.ఆనంతరం విద్యార్తులతో సహా పంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆల్లె పరమేశ్వర్, బొగ శ్రీధర్, విష్ణు,సంక రాజేందర్, సుధాకర్, రవి, జగన్, మహేందర్,విద్యార్థులు ఉన్నారు.

# బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ గౌడ్

సూర్య, కోనరావుపేట,

తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన పాకాల శ్రీకాంత్ గౌడ్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... బీసీల ఐక్యత కోసం,సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడికి, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో రాష్ట్రంలో బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, బీసీల సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు.చేస్తున్నారు.

# రంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## - ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

సూర్య వేములవాడ

మార్చి 1 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రమ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసంలో ఆంతర్యం లేకుండా నీటి సరఫరా చేయాలని, ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు.

# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

**- పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సూర్య- సుల్తానాబాద్**

తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల పట్టపదుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం సుల్తానా బాద్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ కు చెందిన టాక్స్ కన్సల్టెంట్ వెంగళదాసు శ్రీధర్ ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణ రావు పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను రేవంత్ సర్కార్ సిద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్, దున్నపోతుల రాజయ్య, ఊట్ల రమ, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ అమీర్ శెట్టి తిరుపతి తదితరులున్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

**- మైనార్టీ బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనం కలెక్టర్**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**సూర్య మంథని రూరల్**

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బాలికల మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్య బోధన వంటి వివరాలను అడిగి ఆరా తీశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ మైనారిటీ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.రాబోయే 10వ తరగతి, పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, భాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. ఆనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు లేని సందర్భంలో ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయని చక్కగా చదువు లో రాణించి తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు.విద్యావలన జీవితంలో మంచిని స్వీకరించి చెడును వదిలేయన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రాధన్యత ఇవ్వలన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యావ్యవస్థల పెను మార్పులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు రాణించాలని పిలుపునిచ్చారు.

## భార్యపై హెూంగార్డ్ హత్యాయత్నం

**- చికిత్స పొందుతూ మృతి**

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఆవుల గట్టయ్య శుక్రవారం రాత్రి అతని భార్య రామలక్ష్మి పై హత్యాయత్నం చేయగా, ఆమె చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని గంగానగర్ లో నివాసం ఉండే హెూంగార్డ్ గట్టయ్య భార్యతో తరచూ గొడవపడేవాడని, శారీరకంగా, మానసికంగా ఆమెను వేధించేవాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య శనివారం రాత్రి గొడవ జరగగా ఆమె గొంతు నులిమి, తలను గోడకు వేసి కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రిలో చేర్పించి గట్టయ్య పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి గట్టయ్యను శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. తెల్లవారుజామున ఆమె మృతి చెందడంతో హత్య కేసుగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్య, ఉపాధి, సంక్షేమానికి భారతీయ జనతా పార్టీ మొదటి ప్రాధాన్యత

**- బిజెపి నియోజకవర్గం ఇంచార్జీ డా.బోగ శ్రావణి**

**సూర్య,రాయికల్**



ఉమ్మడి కరీంనగర్-నిజామా బాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రచార సరళిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,బిజెపి నియోజకవర్గం ఇంచార్జీ డా.బోగ శ్రావణి పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకి ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైనందాని,ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన మల్కా కొమురయ్య కి,చిన్నమైల్ అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించవల సిందిగా పట్టభద్రులను ఉపాధ్యాయులను కోరారు.విద్య, ఉపాధి, సంక్షే మానికి భారతీయ జనతా పార్టీ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, కుర్మా మల్లరెడ్డిరెడ్డి,మచ్చ నారాయణ,గోపాల్,రాజారెడ్డి, సమల్ల సతీష్,బన్న సంజీవ్,కున్నారపు భూమేష్, సింగం సతీష్,కడార్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**సూర్య చందుర్తి**




చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ, ప్రాథమిక పాఠశాల లో మొట్ట మొదటి భారత విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఒక భారతీయ రాజకీయవేత్త, రచయిత, భారత స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త, భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఆయన భారత ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రి అయ్యారు, ఆయనను సాధారణంగా భారతదేశంలో విద్యా పునాదిని స్థాపించడంలో ఆయన చేసిన కృషిని భారతదేశం అంతటా జాతీయ విద్యా దినోత్సవంగా గుర్తించారు. తత్వశాస్త్రంపై గ్రంథాలు రచించాడు. జర్నలిస్టుగా తన రచనల ద్వారా, బ్రిటిష్ రాజులను విమర్శించే రచనలు మరియు భారత జాతీయవాద కారణాలను సమర్థించడం ద్వారా అతను ప్రాముఖ్యతను సంతరించుకున్నాడు. 1919 రౌలట్ చట్టాలకు నిరసనగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిర్వహించడానికి పనిచేశాడు. ఆజాద్ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, భారతదేశానికి స్వరాజ్ లక్ష్యాన్ని ప్రోత్సహించడం వంటి గాంధీ ఆదర్శాలకు తనను తాను అంకితం చేసుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, యాస నవ్య, ఎగోళం మాదవిలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేస్తున్న ఏఎస్ఐని డీ కొన్న ద్విచక్రవాహనం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి రోడ్డు వైపు బండారి గార్డెన్ సమీపంలో శనివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తున్న రూరల్ ఏఎస్ఐ శంకరయ్యను ద్విచక్రవాహనం డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏ ఎస్ ఐ శంకరయ్య కాలు విరిగింది. ద్విచక్ర వాహనదారులు పెగడపల్లి మండలం సుద్దపల్లికి చెందిన నలువాల బుచ్చయ్య, నలువాల అంజయ్యగా గుర్తించారు. వీరికి కూడా గాయాలు అయ్యాయి. ఏఎస్ఐ శంకరయ్యతో పాటు వీరిద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి ఉన్నట్టు సమాచారం. కాగా ఏ ఎస్ ఐ శంకరయ్యకు గతంలో కూడా రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా ప్రస్తుతం అదే కాలుకు మరోసారి ఇదే కాలు విరగడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా నాయకుడు రవీందర్ సింగ్ కు పట్టభద్రులు ఓటు వేయండి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి పిలుపు**

**సూర్య కొత్తపల్లి**



ప్రజా నాయకుడు రవీందర్ సింగ్ కు పట్టభద్రులు ఓటు వేసి పట్టం కట్టాలని కొత్తపెల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ నగరాన్ని మహెూన్నతంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ అని కొనియాడారు. కరీంనగర్ నగరానికి ఆయన చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవని వాటిని గుర్తుంచుకొని ఉత్తర తెలంగాణ పట్టబద్రులు ఆలోచన చేసి ఓటు వేసి భారీ మెజార్టీతో శాసనమండలికి పంపాలని కోరారు. పటభద్రులారా కార్పొరేట్ విద్యావేత్తలకు, సామాజిక స్ఫూర్తి గల నాయకునికి జరుగుతున్న పోరాటమని దీనిని గుర్తించి ప్రతి ఒక్క పట్టభద్ర ఓటర్ సర్దార్ రవీందర్ సింగ్ గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన ఒక రూపాయి ఇన్సూరెన్స్ తో రాష్ట్రంలో ఎంతోగాను అందరి దృష్టిని ఆకర్షించాడని భవిష్యత్తులో ఎమ్మెల్సీగా గెలిస్తే ఒక రూపాయి ఇన్సూరెన్స్ నినాదంతో ఉత్తర తెలంగాణ పట్టబద్రులకు ఎంతో గాను మేలు చేస్తాడని పట్టభద్రులు ఆలోచన చేయాలని తెలిపారు.

## ఇంటిని కూల్చి వేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లద్నాపూర్ నిర్వాసిత గ్రామంలో తన ఇంటిని అక్రమంగా కూల్చి వేశారని శనివారం పుల్లెల లక్ష్మణ్ రామగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. హైకోర్టులో కేసు ఉండగా సింగరేణి అధికారులు అక్రమంగా చొరబడి వాహనంతో కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో పాటు పుల్లెల నవీన్, పుల్లెల రాము లకు కూడా నష్ట పరిహారం అందలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల పై చర్య తీసుకోవాలని కోరారు.

